అనిల్‌కుమార్ యాదవ్‌కు అభినందనలు



చార్మినార్: పాతబస్తీ గొల్లకిడికి ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్ శనివారం రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టడంతో పలువురు అధికార, అనధికార ప్రముఖులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మీరాలం మండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్యతో పాటు శుభం ఈవెంట్ మేనేజింగ్ డైరెక్టర్ గాజుల ప్రవీణ్ కుమార్ తదితరులు ఆయనను కలిసి సత్కరించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

పురస్కారాల ప్రదానం



పురస్కార గ్రహీతలతో దీపికారెడ్డి తదితరులు

గన్‌ఫౌండ్రీ: మళ్లీ మళ్లీ చదవాలనిపించే మంచి పుస్తకాలను పాఠకుల ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న ఆక్షాజ్ఞ పబ్లికేషన్ తీరు అభినందనీయమని పలువురు ప్రముఖులు అన్నారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆక్షాజ్ఞ పబ్లికేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురికి ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ పూర్వ అధ్యక్షులు దీపికారెడ్డి మాట్లాడుతూ.. హాస్యంతో పాటు పిల్లల పుస్తకాలు సైతం ఎంతో బాగుంటాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు తన, సీవీఎల్ నర్సింహారావు, గుండు సుదర్శన్, రచయిత్రి టీకే చూడామణి, సౌజన్య శ్రీనివాస్, శ్రీవల్లిశర్మ, బావరాజు పద్మిని, కిన్నెర రఘురామ్, పబ్లికేషన్ సంచాలకులు కళారత్న భీంం, విద్యా భార్గవి, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



వేడుకల్లో గోపాల్‌జీ, నట్రాజ్ నామ్‌దార్, లాల్‌సింగ్



జియాగూడలో శివకుమార్ యాదవ్, లక్ష్మీనారాయణ



వేడుకల్లో ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ శశికళ కృష్ణ

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

జియాగూడ: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని జియాగూడలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చౌరస్తా, ఇమాంపురా, దుర్గానగర్, డోర్ బస్తీ శివాజీ చౌక్, నవోదయనగర్, వివేకానంద విగ్రహం వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించారు. జియాగూడ డివిజన్ అధ్యక్షుడు జె.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎగరవేశారు. ముఖ్య అతిథిగా బీజేపీ గోల్కొండ జిల్లా డెయిరీ సెల్ కన్వీనర్ శివకుమార్‌యాదవ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, నర్సిములు, వెంకటేష్ యాదవ్, తులసిదాస్, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

మంగళ్‌హాట్‌లో..

అబిడ్స్: మంగళ్‌హాట్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ శశికళ కృష్ణ పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ..పార్టీ నిర్మాణం కోసం త్యాగాలు చేసిన మహనీయుల కృషి అమోఘమన్నారు. ఈ వేడుకల్లో బబ్లుగౌడ్, ఎం.కృష్ణ, జేడి నితిన్, మల్లేష్, శ్రీనివాస్, నర్సింగ్, వివేక్, హరినాథ్, నవీన్ పాల్గొన్నారు.

కట్టెల మండిలో..

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అబిడ్స్ కట్టెలమండిలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయ కోఆర్డినేటర్ డి.గోపాల్‌జీ, గోషామహల్ బీజేపీ అధ్యక్షుడు నట్రాజ్ నామ్‌దారి, కార్పొరేటర్ లాల్‌సింగ్, శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ..బీజేపీతోనే దేశ ప్రగతి, అభివృద్ధి కొనసాగుతుందన్నారు.



జెండావిష్కరణలో కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి



బీజేపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సునీల్‌యాదవ్

పత్తర్‌గట్టిలో..

చార్మినార్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 స్థానాలకు పైగా గెలుస్తుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఐటీ సెల్ కన్వీనర్ ప్యారసాని వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ యాదవ్, పత్తర్‌గట్టి డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో పత్తర్‌గట్టిలో శనివారం జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బీజేపీ నాయకులు శివ ముదిరాజ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గౌలిపురా పటేల్‌నగర్‌లో..

గౌలిపురా: గౌలిపురా డివిజన్ పటేల్‌నగర్‌లో శనివారం పటేల్‌నగర్ శక్తి కేంద్రం ఇన్‌చార్జి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఇ.సుమన్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. గౌలిపురా కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై జెండావిష్కరణ చేశారు. పటేల్‌నగర్ బస్తీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఆర్.క్రాంతి కుమార్, ప్రవీణ్ కుమార్, వికాస్, ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్, ఆదర్ల మహేశ్, ధీరజ్‌లాల్ పాల్గొన్నారు.

చాంద్రాయణగుట్టలో..

చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్టలో బీజేపీ నాయకులు బూత్‌ల వారీగా జెండా పండుగలను జరుపుకొన్నారు. ఉప్పుగూడ సాయిబాబానగర్‌లో పార్టీ భాగ్యనగర్ జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల పండరీనాథ్, ఉపాధ్యక్షుడు జాలిగం చిరంజీవి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాదరి చంద్రశేఖర్, నాయకులు పెండెం లక్ష్మణ్, శ్రీనివాస్, రాజేందర్, మస్క వేణు, రుక్మిణీ తదితరులు జెండావిష్కరణలో పాల్గొన్నారు.

రెయిన్‌బజార్‌లో..

యాకుత్‌పురా: రెయిన్‌బజార్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం యాకుత్‌పురా రైల్వే స్టేషన్ వద్ద పార్టీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. బీజేవైఎం యాకుత్‌పురా అసెంబ్లీ కన్వీనర్ ఈశ్వర్‌యాదవ్, నాయకులు భరత్, మహేష్, అభిషేక్, జ్ఞానేశ్వర్ రావు, అరవింద్, వికాస్ పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లో..

గోల్కొండ: తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక అభ్యర్థులను గెలుచుకొని బీజేపీ ముందుకు దూసుకుపోవడం ఖాయమని గుడిమల్కాపూర్ అధ్యక్షుడు సునీల్‌యాదవ్ అన్నారు. శనివారం ఆయన పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గుడిమల్కాపూర్‌లో బీజేపీ జెండాను ఆవిష్కరించారు.

లంగర్‌హౌస్‌లో..

లంగర్‌హౌస్: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని లంగర్‌హౌస్‌లో డివిజన్ అధ్యక్షుడు నాగేంద్రప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.



సాయిబాబానగర్‌లో..



పతాకావిష్కరణలో ప్యారసాని వెంకటేష్..



యాకుత్‌పురాలో..



లంగర్‌హౌస్‌లో..

'మాదిగలపై వివక్ష సరికాదు'

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాదిగలపై వివక్షను చూపుతుందని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.నవీన్‌రాజు ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ చౌరస్తాలో కాంగ్రెస్ తీరును నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో అత్యధిక జనాభాను కలిగిన మాదిగలకు ఒక్క పార్లమెంటు స్థానం కూడా కేటాయించకపోవడంతో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై తమకు అభిమానం ఉందని కొందరు వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని యావత్ జాతికి అన్యాయం చేయొద్దని కోరారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని రాబోయే డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలనైనా ఘనంగా నిర్వహించేందుకు తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తిరుపతి పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్లగుట్ట నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములుగు కోటేశ్వర్‌రావు, ఈశ్వర్‌రావు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు కృషి



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ

అబిడ్స్: సమాజ సేవకే టీఎన్జీఓస్ నిరంతరం కృషి చేస్తుందని హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. నిరంతరం పేద బడుగు వర్గాలకు నగదు ఆర్థిక సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు. మహ్మద్ లతీఫ్‌కు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ..పేదలకు అండగ ఉండి సేవలందిస్తానన్నారు.

బీజేపీ ఆశయ సాధనకు కృషి



దేవర వంశీని సన్మానిస్తున్న బీజేపీ, బీజేవైఎం నాయకులు

గోల్కొండ: బీజేపీ ఆశయ సాధనకు కృషి చేస్తున్నానని బీజేవైఎం సెంట్రల్ హైదరాబాద్ కార్యదర్శి దేవర వంశీ అన్నారు. కార్యదర్శిగా నియమితులైన ఆయనను పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు శనివారం గుడిమల్కాపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన పనిని సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. బీజేవైఎం కార్యకర్తలు, నాయకులను ఒకేతాటి పైకి తెచ్చి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దేవర శ్రీనివాస్, రాధాకిషన్‌యాదవ్, నామా యాదగిరి, మురళీకృష్ణాగౌడ్, ప్రభు పూజారి తదితరులున్నారు.

సనాతన హైందవ ధర్మాన్ని కాపాడాలి



హనుమాన్ చాలీసా పఠనంలో మహంతి యోగి ప్రశాంత్ దాస్‌జీ మహరాజ్, కాశీబుగ్గ బాబన్న

జియాగూడ: హైందవ ధర్మాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని మహంతి శ్రీ యోగి ప్రశాంత్ దాస్‌జీ మహరాజ్ అన్నారు. శనివారం సాయంత్రం జియాగూడలోని 2బీహెచ్‌కేలో సనాతన హిందూ ఆలయాల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి సీహెచ్. కాశీబుగ్గ బాబన్న ఆధ్వర్యంలో ఏర్పాటైన సామూహిక హనుమాన్ చాలీసా పఠనం, యోగా, సనాతన హిందూ ధర్మ సందేశ ప్రవచనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చిన్నారులకు హనుమాన్ చాలీసా బోధించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, జియాగూడ అధ్యక్షుడు మోహన్‌చారి జుగల్ కిశోర్, అనిల్, బాల్‌రాజ్, పి.రాజు, సంతోష్, గోపాల్, పాలెం వెంకటేష్, కె.నర్సింగ్‌రావు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో షబ్బే ఖదర్



సాక్షి, సిటీబ్యూరో: నగరంలో శనివారం రాత్రి ముస్లింలు షబ్బే ఖదర్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని మసీదులు విద్యుద్దీపాల అలంకరణతో తళుకులీనాయి. అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీరామ నవమి శోభాయాత్రకు భారీ సన్నాహాలు



విగ్రహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్

అబిడ్స్: ఈ నెల 17న శ్రీరామ నవమి శోభాయాత్రను నిర్వహించేందుకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సన్నాహాలు చేపడుతున్నారు. శ్రీరామ నవమిరోజు లక్షలాది మందితో ప్రతి సంవత్సరం రాజాసింగ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా లక్షలాది మందితో శోభాయాత్ర నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. శోభాయాత్రలో శ్రీరాముడి విగ్రహంతో పాటు పలు దేవతామూర్తుల విగ్రహాలతో ఊరేగింపు కొనసాగిస్తామన్నారు. నగర శ్రీరామ భక్తులే కాక ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని ఆయన పేర్కొన్నారు. ధూల్‌పేట్ గంగాబౌలి నుంచి శోభాయాత్ర ప్రారంభమై పురానాపూల్ చౌరస్తా, బేగంబజార్ చౌరస్తా, గౌలిగూడ, కోఠి మీదుగా హనుమాన్ టేక్డీకి చేరుకుంటుందన్నారు. ఈ సంవత్సరం చూడముచ్చటైన మాతా విగ్రహాలతో పాటు పలు వేషధారణలు ఏర్పాటు చేస్తామని రాజాసింగ్ వివరించారు.

సాంస్కృతిక రంగానికి ప్రత్యేక కార్పొరేషన్ అవసరం



రౌండ్ టేబుల్ సమావేశ దృశ్యం

నాంపల్లి: సాంస్కృతిక రంగం పురోగతికి కల్చరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అవసరమని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీలో కల్చరల్ పాలసీపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ ఇంద్రజాల కళాకారుడు సామల వేణు అధ్యక్షతన జరిగిన సమావేశానికి రంగస్థల నటులు గుమ్మడి గోపాలకృష్ణ, పేరిణి నృత్య గురువు కళాకృష్ణ, రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, కూచిపూడి నృత్య గురువులు డాక్టర్ అనిత, ఆచార్య మృణాళిని, వరల్డ్ తెలుగు ఫెడరేషన్ సభ్యులు పి.వి.సాయి, ఈలపాట వెంకటరమణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..జిల్లా స్థాయిలో కళాకారులకు పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను గుర్తించి జిల్లా కలెక్టర్ ద్వారా రూ.5 వేల నగదుతో పురస్కారం, అదే విధంగా రాష్ట్ర స్థాయి కళాకారులను గుర్తించి రూ.10 వేల నగదుతో మంత్రి వర్యులచే పురస్కారం అందిస్తూ కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి జిల్లాలో కల్చరల్ ఆడిటోరియం ఏర్పాటు చేయాలని, గతంలో మాదిరిగి సాంస్కృతిక సంస్థలకు కళాకారులకు నిధులు ఇవ్వడాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కళాకారులకు బస్సు, రైల్వే ప్రయాణంలో రాయితీలు కల్పించాలని, ప్రతి కళాకారుడికి ప్రభుత్వ ధరలో 200 గజాల ఇంటి స్థలం కేటాయించి కల్చరల్ కాలనీ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

గన్‌ఫౌండ్రీలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల ఏర్పాటు



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాలపై సూచనలిస్తున్న అనుదీప్

సాక్షి, సిటీబ్యూరో: లోక్‌సభ ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గన్‌ఫౌండ్రీలోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం ఆల్ సెయింట్స్ ఉన్నత పాఠశాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. హైదరాబాద్ పార్లమెంటరీ అసెంబ్లీ సెగ్మెంట్లు, కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్, రాష్ట్రంలోని ఇతర పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు మొత్తం 24 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మే 3 నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఆర్డీఓ మహిపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్య ప్రకాష్, డీఎస్ఓ రమేష్, నాంపల్లి తహసీల్దార్ ప్రేమేందర్ పాల్గొన్నారు.

మహ్మద్ నజీబ్‌కు సన్మానం



గోల్కొండ: ఆత్మీయ అనుబంధాలకు కులమతాలు అడ్డుగోడలు కాజాలవని గోల్కొండ జగదాంబిక అమ్మవారి వృత్తిపని వారి సంఘం అధ్యక్షుడు బొమ్మల సాయిబాబాచారి అన్నారు. కులమతాలకు అతీతంగా గోల్కొండలో శుక్రవారం మహ్మద్ నజీబ్ ఇఫ్తార్ విందును నిర్వహించిన సందర్భంగా శనివారం ఆయనను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఆర్గనైజేషన్ చైర్మన్ మహ్మద్ నజీబ్ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా నిస్వార్థంగా ఇఫ్తార్ విందులు నిర్వహిస్తున్నానని అన్నారు. శ్రీకాంత్‌చారి, మహంకాళీ అమ్మవారి ఆలయ పూజారి సురేష్‌చారి తదితరులున్నారు.

పూలే జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించాలి



సుల్తాన్‌బజార్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించాలని బీసీ కేంద్ర కమిటీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం హనుమాన్‌టేక్డీలోని బీసీ సాధికారత భవన్‌లో ఆధార్ బ్యాక్‌వర్డ్ క్లాస్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంత్యుత్సవాల పోస్టర్‌ను బీసీ కేంద్ర కమిటీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, అడ్వైజర్ చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చయ్య, ఉపాధ్యక్షులు అచ్చయ్య, ఉపాధ్యక్షులు రచ్చ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్.రవికుమార్, సువర్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్చన నేత, మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. పూలే అంటరానితనం, కుల వ్యవస్థను నిర్మూలించారన్నారు. ఈనెల 11న పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.

10 నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

చాంద్రాయణగుట్ట: బండ్లగూడలోని రాజీవ్‌గాంధీనగర్ శ్రీ సాయి దుర్గా మందిరంలో ఈనెల 10వ తేదీ నుంచి మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగనున్నట్లు అధ్యక్షుడు ఇ.గణేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు వై.తిరుపతయ్య తెలిపారు. శ్రీ శంకరమంచి భార్గవ శర్మ ఆధ్వర్యంలో శివాలయం, ధ్వజస్తంభం, నంది, రాధాకృష్ణ, పోతరాజు విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం ఉంటుందన్నారు.

రాష్ట్రంలో వైద్య శాఖను ప్రక్షాళన చేస్తాం

మంత్రి దామోదర రాజనర్సింహ



విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్ అందజేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

సుల్తాన్‌బజార్: తెలంగాణ రాష్ట్రంలో వైద్య శాఖను ప్రక్షాళన చేస్తామని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. వరల్డ్ హెల్త్ డే సెలబ్రేషన్స్‌ను పురస్కరించుకుని ఉస్మానియా మెడికల్ కళాశాల అల్యుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా మెడికల్ కళాశాల ఆడిటోరియంలో సూపర్ స్పెషాలిటీ విద్యార్థులకు మెడల్స్ ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దామోదర విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేసిన అనంతరం మాట్లాడుతూ..వైద్య ఆరోగ్యశాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఆధునిక వైద్య కళాశాల, వైద్యశాలలను నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఉస్మానియా ఆసుపత్రి అంశం కోర్టులో ఉందని, కోర్టులో విషయం తేలగానే ఉస్మానియాను ఆధునిక ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఉస్మానియా అంటేనే ఒక బ్రాండ్ అని ఆయన అన్నారు. అది మెడికల్ అయినా, ఇంజనీరింగ్ అయినా ఉస్మానియానే అన్నారు. టీపీసీసీ మెడికల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ శ్రీవాణి, ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్, ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్, డాక్టర్ త్రివేణి, డాక్టర్ ఉషా రాణి, డాక్టర్ శివరాం ప్రసాద్, అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి కృష్ణమూర్తితో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'టిఫిన్ బైఠక్'



గోల్కొండ: వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరించడం ఖాయమని సీనియర్ బీజేపీ నాయకుడు బీజేపీ హైదరాబాద్ పార్లమెంటు పబ్లిసిటీ ఇన్‌చార్జి దేవర శ్రీనివాస్ అన్నారు. శనివారం గుడిమల్కాపూర్‌లో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అంటే ఏమిటో ప్రజలకు తెలిసిందని అందువల్లే ప్రజలు ఆ పార్టీని డస్ట్‌బిన్‌లో వేశారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి కూడా పడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలు బీజేపీ గెలుచుకొని ఇటూ కాంగ్రెస్, అటూ బీఆర్ఎస్‌కు గుణపాఠం నేర్పడం ఖాయమని అన్నా రు. సుధాకర్‌యాదవ్, ముఖేష్ సాగర్, ప్రభుపూజారి, మురళీకృష్ణాగౌడ్, రాధాకిషన్‌యాదవ్, వంశీ ఉన్నారు.

పాలస్తీనాకు ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలి



ఎమ్మెల్యే కౌసర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోల్కొండ: పాలస్తీనాకు మానవతాదృక్పథంతో ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని హైదరాబాద్‌లో ఇరాన్ డిప్యూటీ తాన్సుల్ జనరల్ ఆగా మోసిన్ ముఖద్‌దమీ అన్నారు. అఖిల భారత ఖీరత్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం గోల్కొండ రిసాల బజార్‌లోని అక్తరీ మసీదులో ఇంటర్నేషనల్ సాలిడారిడి డే ఫర్ పాలస్తీనా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలస్తీనా భూగాలపై ఇజ్రాయిల్ వైమానిక దాడుల వల్ల ఇప్పటికే వేలాది మంది మృతి చెందారన్నారు. ఈ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఖరత్ కమిటీ అధ్యక్షుడు మౌలానా సయ్యద్ మతీన్ ఆలీషా ఖాద్రీ, ఇరాన్‌కు చెందిన మహ్మద్ జవాద్ ఖషాఫీ, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ పాల్గొన్నారు.